# BOOSTERS OF 'VIJAY' SPIRITS



## ఆమె... మధుర గాయని !

'సన్నగ వీచే చల్లగాలికీ కనులుమూసినా నీవాయే'... పాట - ఆమె నోట జారువారుతూంటే... అలసిన మనసు సేద తీరి - హాయిగా నిద్దరోతుంది!

దూరభారమనక - అహోరాత్రులు పయనించి - పలుమార్లు ఇతర రాష్ట్రాలలో- ఇంటర్వ్యూలు నిర్వహించి విజయ్ విద్యా సంస్థలకి అవసరమైన టీచర్ల ఎంపికలో - ప్రధాన పాత్ర వహించి - అడపాదడపా తన సహాయ, సహకారాలందిస్తోన్న విద్యాధికురాలు, మధుర గాయని, ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలు: **శ్రీమతి వి.కె. భారతి**



## ఆమె... స్నేహశీలి !

బాధ్యత తనది కాకున్నా.... 'బరువు' ఎత్తుకోవడంలో - ఆమెదీ ఓ 'చేయి'... విజయ్ విద్యాసంస్థల్లో !

ప్రూఫ్ రీడింగ్‌లోనే కాదు... 'మైండ్ రీడింగ్'లోనూ అందెవేసిన చెయ్యి ఆమెది !

విజయ్ విద్యాసంస్థల నిర్వాహకుల పనిఒత్తిడిని గమనించి - 'ఫోకస్' వెలవరించడంలో - తమ దంపతులిద్దరి అవసరం గ్రహించి - స్వచ్ఛందంగా - నిస్వార్థంగా తన సేవలందిస్తోన్న స్నేహశీలి, రచయిత్రి: **శ్రీమతి తుర్లపాటి లక్ష్మి.**



## ఆమె... కళాభిమాని !

ఎప్పుడూ - మన గొప్పలు మనవే గానీ- పక్కింటి వాడేదైనా విజయాన్ని సాధిస్తే... మర్యాదకోసమైనా అభినందించని ఈ రోజుల్లో... పక్కింటివాడే కాదు... పగవాడెదురైనా... అతడిలోని సృజనాత్మకశక్తిని మనస్ఫూర్తిగా అభినందించే సమదర్శి ఆవిడ !

ఆమె - నగల కోసం ప్రాకులాడరు ! పట్టుచీరలకోసం వెంపర్లాడరు ! కానీ... ప్రతివ్యక్తిలోనూ... 'కళ'ని దర్శించి - ప్రణమిల్లే... ఆమె కళాత్మకహృదయమే - ఆమెకి పెట్టని ఆభరణం !

స్కూల్ కల్చరల్ ప్రోగ్రామ్స్‌లో.... కొన్నిచోట్లా - 'ఫోకస్' మ్యాగజైన్స్‌లో మరికొన్నిచోట్లా - వీడియో స్క్రీన్-ప్లేల్లో చాలా చోట్లా... తనదైన ఆమె ముద్ర స్పష్టంగా కన్పిస్తుంది!

ఆమె: విజయ్ విద్యాసంస్థల ఆస్థాన రచయిత్రి - చక్కటి విశ్లేషకురాలు - ఉత్తమ ఉపాధ్యాయిని - మంచి కవయిత్రి, రచయిత్రి కిరణ్‌బాల ఉరఫ్ **శ్రీమతి ఇందిరాదేవి.**



## ఆమె... నిండు జాబిలి !

ఆమె ఉనికి ఉత్సాహాన్ని ఉరకలెత్తించి - మనసుని ఉత్తేజపూరితం, ఉల్లాస భరితం చేస్తుంది.

ఎదుటి వారిలో ఎగ్జాస్టయిన ఎనర్జీని... తన చల్లని చతురోక్తులతో 'రీచార్జ్' చేసి... వెన్నెల పంచే - నిండుజాబిలి ఆమె!

ఆమె మాటల్లో హాస్యప్రియత్వం, పాటల్లో తీయదనం, రచనలో పటుత్వం - చిత్రాల్లో సహజత్వం - న్యూస్ రీడింగ్‌లో మాంచి మాడ్యులేషన్, నాట్యంలో... చక్కటి భావ ప్రకటన... వెరసి... ఒకచోట రాసిగా పోస్తే - భాసిల్లే 'టాలెంట్' ఆమెది !

అంగరంగ వైభోగంగా జరిగే టాలెంట్‌షోల్లో - ఎంతో శ్రమకోర్చి - ప్రేక్షకుల మనసును మీటే పాటల్ని ఎంపిక చేసి - 'బిట్స్ & బీట్స్'గా... గుదిగుచ్చి - మనముందు నిలపడంలో - తెరవెనుక సూత్రధారి, మా శ్రేయోభిలాషి:

**శ్రీమతి ఆర్. విజయ.**



## ఆమె ప్రావీణ్యత... అనన్య సామాన్యం!

ఫోకస్ మ్యాగజైన్ 'ఇంటర్వ్యూ'లలో ఆలోచింపజేసే ప్రశ్నలు సంధించి - సరియైన సమాధానాలు రాబట్టి - విజయ్ నిర్వాహకుల ఆశయాలను కళ్ళముందు నిలపడంలో విశేష కృషి సలిపిన ఆంగ్ల భాషాకోవిదురాలు, బెస్ట్ డ్యాన్సర్ **శ్రీమతి ఝాన్సీ.**



## ఆమె ..... చెన్నై చందమామ !

నిశ్శబ్దం - స్థబ్దత ఆమెకు నచ్చవు!

మౌనంగా ఉండటం ఆమెకు చేతకాదు!!

కిలకిలా నవ్వటం-గలగలా మాట్లాడటం- ఉత్సాహంగా ఉండటం ఆమె స్వభావం!

చెన్నైలో ఏ సాయం కావలసి వచ్చినా... విజయ్ సంస్థలకి అఫిషియల్ పనులూ, అతిథి మర్యాదలూ ఆప్యాయంగా చేసిపెట్టే ఆమె మా చెన్నై నేస్తం:

**శ్రీమతి భువన్.**